**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

పది క్షణములును పదిరోజులుగనౌ
బాధలోన మనకు భారముగను
పదిరోజులున్న పదిక్షణములవోలె
సత్వరమున గడుచు సంబరమున

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 156 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 3-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


## సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

- సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను



ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు

-మిగతా 2 లో

## భారత్ ఉండాల్సింది అమెరికాతో.

- పుతిన్, జిన్‌పింగ్‌తో మోదీ భేటీ సిగ్గుచేటు
- ట్రంప్ సలహాదారు

న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవర్రో మరోసారి భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలపై తీవ్ర విమర్శలు చేశారు. సాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత



పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ కావడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇద్దరు నియంతలతో మోదీ భేటీ సిగ్గు చేటు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌లో

-మిగతా 2 లో






## ఉచిత విద్యుత్ అంటేనే వైఎస్



**వైఎస్ బాటలోనే తాను ముందుకు వెళుతున్నా**

**ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే**

- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

హైదరాబాద్,

రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు

-మిగతా 2 లో



## ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు

- కాళేశ్వరం నివేదికపై సీబీఐ విచారణకు హైకోర్టు బ్రేక్
- కేసీఆర్, హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 7వ తేదీన ప్రధాన

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్




**బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం**

**హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్**
**అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన**

హైదరాబాద్,

బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి

-మిగతా 2 లో



## కవితది వారి కుటుంబ సమస్య

- ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
- ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం
- కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

హైదరాబాద్,

భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా

-మిగతా 2 లో

## వ్యవసాయ శాఖలో పదోన్నతుల రగడ

- -వ్యవసాయ శాఖలో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల అత్యుత్సాహం.
- -ఐదు దశాబ్దాల నాటి సర్వీస్ రూల్స్ మార్పుకు రంగం సిద్ధం.
- -తెరవెనుక భారీగా డబ్బులు చేతులు మారుతున్నట్లు అధికారులపై ఆరోపణ.
- -అన్ని అర్హతలు ఉన్నా పదోన్నతులు ఇవ్వకపోవడంపై సీనియర్ల అసంతృప్తి.

**సీనియర్లను కాదని జూనియర్లకు పట్టం కట్టేలా పావులు**




హైదరాబాద్, సెప్టెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ప్రతి ఐదువేల ఎకరాలకు ఒకరి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,600 ల మంది వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 2000 ల మంది ఏఈఓ లు 2017 వ సంవత్సరం లో శాఖలో నియామకాలను పొందగా మిగతా 600 మంది ఏఈవోలు గత 15 నుండి 20 సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో సుదీర్ఘమైన సేవలను అందిస్తూ శాఖలో సీనియర్ ఏఈవోలుగా కొనసాగుతున్నారు. సర్వసాధారణంగా వ్యవసాయ వృత్తి విద్య కోర్సులైన అగ్రికల్చర్ డిప్లొమా, బీఎస్సీ అగ్రికల్చర్, అగ్రి ఇంజనీరింగ్, డ్రైలాండ్ అగ్రికల్చర్, కమర్షియల్ అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సులలో విద్యార్హతలు కలిగిన వారు ఈ వ్యవసాయ విస్తరణ అధికారి ఉద్యోగానికి అర్హులుగా ఉంటారు. అయితే 2017 వ సంవత్సరంలో నియామకం పొందిన జూనియర్ ఏఈఓ లలో నేరుగా బిఎస్సి అగ్రికల్చర్ డిగ్రీతో నియామకం పొందిన వారు గత ఐదు దశాబ్దాలుగా వ్యవసాయ శాఖలో అమలులో ఉన్న సర్వీసు నియమ నిబంధనలను తుంగలో తొక్కి, నిబంధనలను తమకు అనుకూలంగా మార్పులు చేర్పులు చేసే విధంగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకొని సీనియర్లకు హక్కు గా దక్కాల్సిన పదోన్నతులలో వాటాల కోసం

-మిగతా 2 లో



## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

- సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

హైదరాబాద్

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు.

-మిగతా 2 లో



# భారత్ ఉండాల్సింది అమెరికాతో.

(మొదటి తరువాయి)

జరిగిన మీడియా సమావేశంలో నవర్రో మాట్లాడుతూ.. 'భారత ప్రధాని మోదీ.. పుతిన్, జిన్‌పింగ్‌లతో కలిసి ఉండటం సిగ్గుచేటు. ఆయన ఏమి ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదు. భారత్ కలిసి ఉండాల్సింది అమెరికాతో.. రష్యాతో కాదు' అని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# కవితది వారి కుటుంబ సమస్య



(మొదటి తరువాయి)

ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు

(మొదటి తరువాయి)

పిటిషన్ విచారణ ఉన్నందున దసరా సెలవుల అనంతరం తదుపరి విచారణ ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. అప్పటి వరకు కమిషన్ ఆధారంగా కేసీఆర్, హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవొద్దని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన తెలంగాణ హైకోర్టు.

# వ్యవసాయ శాఖలో

## పదోన్నతుల రగడ

(మొదటి తరువాయి)

ముమ్మర ప్రయత్నం చేస్తున్నట్టుగా సీనియర్ ఏఈఓ లు వాపోతున్నారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సైతం జూనియర్లకు వాటాలు కల్పించే విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, ఈ విషయం లో ఆగ మేఘాల మీద ఐఏఎస్ అధికారులతో నామ మాత్రపు కమిటీలు వేస్తూ, వెంట వెంటనే పలు ఉత్తర్వులు విడుదల చేస్తూ హడావిడి చేయడం పట్ల తెరవెనుక భారీగా డబ్బులు చేతులు మారుతున్నట్టు సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ కమిటీలు ఏఈఓ సంఘాలతో చేపట్టిన చర్చలలో సైతం నాలుగింటిలో మూడు సంఘాలు ఈ పదోన్నతులలో వాటాల విషయాన్ని ఏకగ్రీవంగా ఖండించాయి. అయినా కూడా ఐఏఎస్ అధికారుల నివేదిక నెపం తో ఉన్నతాధికారులు తమ సొంత అజెండా అమలుచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతం లోనూ ఈ శాఖ సెక్రటరీ స్థాయి అధికారి ఏఈఓ ల ప్రమోషన్ లకు సంబంధించి పలు వివాదాస్పద ఉత్తర్వులు ఇవ్వడం గమనార్హం. సాధారణంగా ఏ శాఖలో అయినా ఒక ఉద్యోగికి పదోన్నతి కల్పించే సమయంలో ఆ ఉద్యోగికి పదోన్నతికి సంబంధించిన విద్యార్హత ఉందో లేదో, సర్వీసు రెగ్యులరైజేషన్ అయిందా, సీనియారిటీ లో ముందు ఉన్నారా లేదా , ఏమైనా డిసిప్లీనరీ ప్రొసీడింగ్స్ పెండింగ్ ఉన్నాయా వంటి నాలుగు విషయాలనే ప్రామాణికంగా తీసుకొని పదోన్నతులు కల్పిస్తారు. అన్ని శాఖలలో మాదిరిగానే వ్యవసాయ శాఖలో సైతం గత ఐదు దశాబ్దాలుగా ఏఈఓ లకు అగ్రికల్చర్ ఆఫీసర్లుగా పదోన్నతులు కల్పించడానికి ఇవే నిబంధనలు అమలు చేశారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు జూనియర్ ఏఈఓ ల ప్రలోభాలకు తలొగ్గి జూనియర్లకు వక్రమార్గంలో త్వరగా పదోన్నతి కల్పించే విధంగా సర్వీసు రూల్స్ ను సైతం శాశ్వతంగా మార్చడానికి ఏకంగా రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టుగా సీనియర్లు మండిపడుతున్నారు. అన్నిటినీ మించి రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఇటీవల సర్వీసు రూల్స్ అన్నిటినీ పక్కన పెట్టి అనర్హులకు ఏకంగా పదోన్నతులు కల్పించే ఉద్దేశ్యంతో 21 మంది అనర్హులతో ప్రమోషన్ జాబితాను రూపొందించి అంతర్గతంగా వారి ఏసీఆర్ లను సైతం అధికారికంగా తెప్పించుకోవడం శాఖ ఉన్నతాధికారుల అత్యుత్సాహానికి నిదర్శనంగా నిలిచింది. వ్యవసాయ శాఖలో నేరుగా బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్హతతో ఏఈవోలుగా జాయిన్ అవ్వడం ఇదే తొలిసారి ఏమీ కాదని, గత 20 సంవత్సరాలుగా చాలామంది బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్హతతో ఏఈవోలుగా జాయిన్ ఐ సీనియారిటీ ప్రాతిపదికన అందరూ అనతి కాలంలోనే అగ్రికల్చర్ ఆఫీసర్లుగా పదోన్నతులను సైతం పొందారని సీనియర్లు తెలియజేస్తున్నారు. కానీ 2017 లో నేరుగా బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్హతతో ఏఈవోలుగా నియమించబడిన జూనియర్లు సర్వీసులో తమకంటే 15 నుండి 20 సంవత్సరాలు సీనియర్లు అయిన వారిని పక్కకు తప్పించి పదోన్నతులు పొందాలని చూడటం సీనియర్ల సేవలను విస్మరించడమే కాకుండా వారి హక్కులను సైతం హరించడమే ఔతుంది. ఇప్పటికైనా శాఖ ఉన్నతాధికారులు పదోన్నతుల విషయం లో లేనిపోని కొత్త కొత్త నిబంధనల పేరుతో తెరవెనక పైరవీలకు తావిచ్చి వ్యవసాయ శాఖ ప్రతిష్ట ను దిగజార్చొద్దని సీనియర్లు కోరుతున్నారు.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు–, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు– సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్–కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

(మొదటి తరువాయి)

ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరిచిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు– ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ– పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్–ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32–బిట్ ప్రాసెసర్‌తోపాటు– 4 –టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు– తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు– తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్

(మొదటి తరువాయి)

నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి తరువాయి)

ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు–వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు– మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ–వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు–వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు– మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

## 2025 సెప్టెంబర్ 3, బుధవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
భాద్రపద మాసం
శుక్లపక్షం
తిథి
శుక్ల ఏకాదశి: సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 3:33 నుండ
సెప్టెంబర్ 3 సాయంత్రం 5:07 వరకు
శుక్ల ద్వాదశి: సెప్టెంబర్ 3 సాయంత్రం 5:07 నుండి
సెప్టెంబర్ 4 సాయంత్రం 6:34 వరకు
నక్షత్రం
పూర్వాషాఢ: సెప్టెంబర్ 2 సాయంత్రం 4:55 నుండి
సెప్టెంబర్ 3 సాయంత్రం 6:17 వరకు
ఉత్తరాషాఢ: సెప్టెంబర్ 3 సాయంత్రం 6:17 నుండి సెప్టెంబర్ 4 సాయంత్రం 7:32 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:45
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 12:00 - 1:30
యమగండం: ఉదయం 7:30 - 9:00
దుర్ముహూర్తం: ఉదయం 11:37- 12:29, రాత్రి 10:54 - 11:46
వర్జ్యం: ఉదయం 9:58 - 11:46, రాత్రి 12:55 - 2:44

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అచ్చంపేటలో నివాళులు



**అచ్చంపేట, సెప్టెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు ఎమ్మెల్యే వంశీకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– "పేదల జీవితానికి భరోసా ఇచ్చిన మహానేతగా వైయస్ఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసినారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు ఆయన" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం, కపిలవాయి శేఖర్, అమ్రాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, అచ్చంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రాములు, కుంద మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుంది

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్‌నగర్, సెప్టెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో, కొత్తూరు తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుంది. ప్రజల సంక్షేమం కోసం దేవుని ఆశీస్సులు అవసరం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పిల్లి శారదా శేఖర్, జూపల్లి కౌసల్య శంకర్, శ్రీనివాస్ గౌడ్, మానస యాదగిరి, కొత్తూరు కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాదారం నర్సిములు గౌడ్, రఘునాథ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, చీపిరి రవి యాదవ్, అల్లాడ శేఖర్, నందారం అశోక్, ఉడుత శ్రీను, బిక్షపతి, మురళి యాదవ్, దినేష్ సాగర్, చెరుకు శివ, పాండు, పిల్లి సాయి, రామ్‌నగర్ లడ్డు, వెంకటేష్, రాము, శివ, రవి నాయక్, అంజి నాయక్, గుట్ట రాజు, అన్వారీ రాజు, రాజు ముదిరాజ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టి.టి.డి గోసంరక్షణ కమిటీ సభ్యుడిగా కోటి శ్రీధర్


### సన్మానించిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) గోసంరక్షణ సెల్ ఎక్స్పర్ట్ కమిటీ సభ్యునిగా నియమితులైన కోటి శ్రీధర్‌ను టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఘనంగా సన్మానించారు. గోమాత సేవలో తనదైన ముద్రవేసిన కోటి శ్రీధర్‌కు ఈ అరుదైన బాధ్యత లభించడం గర్వకారణమని ఆయన ప్రశంసించారు.నూతన పదవికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు గోభక్తులు, సంస్థ ప్రతినిధులు, సమాజ సేవకులు పాల్గొన్నారు. గోసంరక్షణకు అంకితంగా పనిచేసే ప్రతి వ్యక్తికి ఇది ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

# మహానేత వైయస్సార్‌కు ఎమ్మెల్యే బీఎల్ఆర్ ఘన నివాళి

### మిర్యాలగూడ బంగారుగడ్డలో విగ్రహానికి పూలమాలలు





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో ఆయన విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, "వైయస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత. ఆయన పరిపాలన రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచింది. రైతులకు, పేదలకు వెలుగులు నింపిన సంక్షేమ పథకాలు ఆయన విశిష్టతను ప్రతిబింబిస్తాయి," అని అన్నారు. "వారి సిద్ధాంతాలను భవితరాలకు తెలియజేయడం మన బాధ్యత," అని బీఎల్ఆర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయంలో చిరస్థాయిగా నిలిచిన మహానేత

### వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**ఆమనగల్లు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిల్లా శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "వైయస్ రాజశేఖరరెడ్డి గారు ప్రజల కన్నీటి బిందువును చిరునవ్వుగా మార్చిన ఆదర్శ నాయకుడు. ఆయన సేవలు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి. ఆయన సిద్ధాంతాలు భవితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు దళపతి, ఐఎన్టియూసీ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువత నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల కల సాకారం

### ఆరుట్లలో సన్నబియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



**మంచాల, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో కొత్తగా రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులకు సోమవారం నుండి సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైంది. మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాతే నిరుపేదలకు రేషన్ కార్డుల కల సాకారమైంది," అని అన్నారు. "ఇప్పటి నుండి అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందించబడుతోంది," అని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి దాసరమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సేవలకు ఘన నివాళి



**మహేశ్వరం, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య ఘనంగా నివాళులర్పించారు. పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆరోగ్యశ్రీ, గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్మెంట్, రుణమాఫీ వంటి పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహానేత వైయస్సార్. ఆయన ప్రజా పాలనకు నిలువెత్తు ఆదర్శం. ఆయన అడుగుజాడల్లో ప్రతి కార్యకర్త నడవాలి," అని పేర్కొన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వైయస్సార్


### అల్మాస్ గూడలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నివాళి




**మహేశ్వరం, ఆగస్టు 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ గ్రామం, అల్మాస్ గూడ వైయస్సార్ పార్క్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆరోగ్యశ్రీ, 108 సేవలు, రైతు సంక్షేమం వంటి పథకాల ద్వారా వైయస్సార్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆయన సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం ప్రతి కార్యకర్త కర్తవ్యం," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఏఐసీసీ కోఆర్డినేటర్లు, మహిళా సంఘాలు, ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర్‌లో బాంబు డిస్పోజల్ టీం తనిఖీలు

**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వినాయక చవితి నేపథ్యంలో భద్రతా చర్యల భాగంగా, గంగాధర్ మండలంలోని గణపతి మండపాల్లో బాంబు డిస్పోజల్ టీం తనిఖీలు నిర్వహించింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, స్థానిక పోలీసుల సహకారంతో బాంబులు, ప్రేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువుల కోసం జాగ్రత్తగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో ఏఎస్ఐ భగవాన్ రెడ్డి, బాంబు డిస్పోజల్ టీం సభ్యులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.



# వైఎస్ఆర్ కి వందనాలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి సెప్టెంబర 02( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ ):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాళులర్పించారు. మంగళవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని తన కార్యాలయంలో వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల జీవితాల్లో శాశ్వత ముద్ర వేశాయని అన్నారు. 108 అంబులెన్స్ సర్వీస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు పావుల వడ్డీ రుణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారని గుర్తుచేశారు.కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎస్ఎల్ఎన్ రమేష్, ఆర్యభవన్ శీను, కొత్తకోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా బిజెపి బంద్ విజయవంతం



**వనపర్తి,సెప్టెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి బిజెపి నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులకు నిరసనగా బిజెపి పిలుపునిచ్చిన వనపర్తి పట్టణ బంద్ మంగళవారం విజయవంతమైంది. పట్టణంలోని వర్తకవాణిజ్య సంఘాలు, మర్చంట్ అసోసియేషన్, విద్యాసంస్థలు, పలు స్కూళ్లు, కళాశాలలు బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించాయి.పట్టణ ప్రధాన కూడలిలో బిజెపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన తల్లిపై కాంగ్రెస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు, దిష్టిబొమ్మ దహనం చేసినా కేసులు నమోదు కాలేదని విమర్శించారు. అయితే బిజెపి శాంతియుత నిరసనకు పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బుక్కయ్యాయని ఆరోపించారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బాశెట్టి శ్రీనివాసులు, మొరార్జీ నాయక్, గజరాజుల తిరుమలేష్, ఖలీల్, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత విజ్ఞాన మేళాలో శ్రీ సరస్వతీ విద్యార్థులకు బహుమతులు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




జమ్మికుంట కేశవాపూర్ విద్యారణ్యవాసంలో నిర్వహించిన విభాగ్ స్థాయి గణిత విజ్ఞాన మేళా పోటీల్లో హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు సాహితీ, వైష్ణవి, అభిరామ్‌లు రెండవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గురు విద్యార్థులను బహుమతులతో పాటు శ్రీమద్భాగవద్గీత పుస్తకాలు అందజేశారు.వినాయక నవరాత్రుల సందర్భంగా పూర్వ ఆచార్యుల బృందం విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి బబ్బుల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, సమితి ఉపాధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి, ప్రధానాచార్యులు పాలారం శ్రీలత, మాతాజీలు పాల్గొన్నారు.

## కేసీ గుప్తా జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



వాసవి వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వాసవి క్లబ్ కాపుల్స్ కరీంనగర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ నేతృత్వంలో, ఎరుకుల్ల రామకృష్ణ సూచన మేరకు గణేష్‌నగర్‌లోని శ్రీ రామేశ్వర ఆలయంలో కేసీ గుప్తా జయంతిని పురస్కరించుకొని పూజా సామాగ్రి (పాత్ర)ను ఆలయ పూజారికి అందజేశారు. అలాగే, కేసీ గుప్తా జయంతి సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నప్రసాద సేవను నిర్వహించారు. వాసవి క్లబ్ సభ్యులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని సేవా భావాన్ని చాటారు. జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వాసవి క్లబ్ వ్యవస్థాపకుడి సేవా స్ఫూర్తిని ప్రతిబింబించాయి.

# సెప్టెంబర్ 3 నుంచి మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్



**దేవరకొండ, సెప్టెంబర్ 02. నీలగిరి ఎక్స్ ప్రెస్:**
నల్లగొండ జిల్లా డిండి మండలం లోని స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో సెప్టెంబర్ 3 వ తేదీ నుండి ఎస్.జి .ఎఫ్ మండల స్థాయి క్రీడల సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఐ. గొప్య నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని.ఎం.ఆర్. సి.లోమండల స్థాయి క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3 నుంచి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో అండర్ - 14, 17 బాల బాలికలకు కబడ్డీ వాలీబాల్, ఖో ఖో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, మండలం లో ని 11 ఉన్నత పాఠశాల విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సకాలంలో హాజరు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ. గొప్య నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు వింజమూరి యాదయ్య, వింజమూరు శీనయ్య, నవనీత,డా.ఆవుల శ్రీనివాస్, టీ. జి .ఎస్ .డబ్ల్యూ. ఆర్ .ఐ .ఈ.ఎస్ .పి డి జ్యోతి, కేజీబీవీ, జ్యోతి, మోడల్ స్కూల్ పిడి రవి , వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నారు.

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కార్మిక సంఘం నేతలు



**బాలాపూర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్‌ను తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న, బందల యాదగిరి, పంతజాల భవాని, అల్వాలాల వెంకన్న, మల్లేష్, నర్సింగ్ రావు, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తల్లోజు ఆచారి



**ఆమనగల్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ఆమనగల్ మున్సిపాలిటీ ఉదయ్ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. మండపాన్ని సందర్శించి బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సీతారాం రెడ్డి, పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. అనంతరం కమిటీ అధ్యక్షులు జెనిగల జంగమ్మ-యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తల్లోజు ఆచారి పాల్గొని భక్తులకు ప్రసాదం అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, మాజీ కౌన్సిలర్లు ఝాన్సీ శేఖర్, నాగిళ్ళ సురేష్, గన్నోజు గోవర్ధన్, వడ్డే రాజు, నాగిళ్ళ లక్ష్మణ్, బొడ్డుపల్లి శివ, చంద్రమౌళి రచ్చ, అబ్బాస్, సోమరాజు యాదగిరి, రవితేజ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి

**డోన్ సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దివంగత నేత మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ మరియు బట్టిల సెంటర్ వద్ద ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో వినాయక పూజలో పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుటుంబం



**ఎలిగేడు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పూజ కార్యక్రమంలో మంగళవారం పెద్దపల్లి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజ నరసయ్య కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథుని నామస్మరణతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. “నవరాత్రుల సందర్భంగా భక్తి, సోదర భావం, ప్రేమ అనురాగాలు పెరుగుతాయి” అని ఆమె పేర్కొన్నారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలిగేడులో నూతన ఎస్సైగా మధుకర్ బాధ్యతల స్వీకరణ




**ఎలిగేడు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎల్. మధుకర్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడే విధులు నిర్వహించిన ఎస్సై సత్యనారాయణ సాధారణ బదిలీపై రామగుండం విఆర్‌కు వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్సై మధుకర్ మాట్లాడుతూ “మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాను. ప్రజల సహకారంతోనే సమాజంలో శాంతి నెలకొంటుంది. ఎలాంటి ఫిర్యాదైనా నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి” అని సూచించారు.

# రైతులకు తక్కువ ధరకే నానో యూరియా ప్లస్ అందుబాటులో



**ఎలిగేడు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంతో పాటు దూళికట్ట పిఎసిఎస్, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్‌లలో నానో యూరియా ప్లస్ రైతులకు అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఎలిగేడు పిఎసిఎస్‌లో రైతులకు అవగాహన కల్పించి విక్రయించామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “మండలంలో సన్న రకాల వరి పంట విస్తీర్ణం అధికంగా ఉంది. ప్రస్తుతం రెండో దఫా ఎరువుల అవసరం ఉన్న నేపథ్యంలో, రైతులు చవకగా దొరికే యూరియాను మోతాదుకు మించి వినియోగిస్తున్నారు. ఇది నేల, నీరు, గాలిలో కలిసిపోయి మొక్కకు అందకుండా వృథా అవుతుంది” అని వివరించారు.ఈ పరిస్థితుల్లో నానో యూరియా ప్లస్‌ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చొరవతో పలు కంపెనీలతో చర్చించి ?250 విలువైన బాటిల్‌ను ?150కే రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఒక ఎకరానికి బాటిలన్నర పురుగుమందులతో కలిపి పిచికారి చేస్తే 20 రోజుల పాటు మొక్కలకు నత్రజని అందుతుందని తెలిపారు. “నానో యూరియా వాడటం వల్ల ఎటువంటి వృథా జరగదు. అధిక దిగుబడులు సాధించవచ్చు. రైతులు తక్కువ ధరకే లభిస్తున్న ఈ ఎరువును సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



**దేవరకొండ,సెప్టెంబర్ 02.నీలగిరి ఎక్స్ ప్రెస్:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యూనిస్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మండల అధ్యక్షులు రాజు, యువజన కాంగ్రెస్ నేతలు మేడ సైదులు,ఉమర్ కాశిం, అశోక్ గౌడ్, వెంకటయ్య,కొర్ర రవీందర్ నాయక్,హరి నాయక్ , లక్పతి నాయక్,ఆలా నాయక్, శ్రీను నాయక్, మధు, శివ, తదితరులు పాల్గొన్నారు .

# కె.సి.ఆర్ జోలికొస్తే తెలంగాణ అగ్నిగుండమే

-తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరంపై కాంగ్రెస్ విషప్రచారం
-రేవంత్ మీరు పాలమూరు బిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయండి
-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డిమంత్రి



**వనపర్తి సెప్టెంబర్ 2 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**

తెలంగాణవరప్రదాయిని కాళేశ్వర్ ప్రాక్టుపై ఘోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టింది.ఇట్టి నిరసన కార్యక్రమములో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులపై ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణకు కాంగ్రెస్,టి.డి.పి పార్టీలు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. తెలంగాణ సాధించిన కె.సి.ఆర్ కృష్ణా నదిపై పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించి 12లక్షల ఎకరాలకు సాగు నీరు అదేవిధంగా గోదావరి నదిపై రికార్డ్ స్థాయిలో 3ఏండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 70లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్యశామలం చేశారని అటువంటి మహానాయకునిపై 94వేల 300కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్లు దోచుకున్నారని కమిషన్ వేసి రేవంత్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కె.సి.ఆర్ అద్భుతం సృష్టించారని కితాబు ఇచ్చిన విషయాని రేవంత్ మరవొద్దని హితవు పలికారు. అన్ని శాఖల అనుమతులు తీసుకొని ప్రాజెక్ట్ పూర్తి చేసిన కె.సి.ఆర్ సమర్ధతను తట్టుకోలేక ఆరోపణలు చేస్తున్నారని తన గురువు చంద్రబాబు మెప్పు కోసమే కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతున్నా 10శాతం మిగిలిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడం కోసం కె.సి.ఆర్ పై కుట్ర కమిషన్ వేసి దుష్ప్రచారం చేయడం దారుణమని నిజంగా రేవంత్ పాలమూరు బిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పొద్దున లేస్తే సి.బి. ఐ, ఐ.టి,ఈ.డి మోడీ జేబు సంస్థలు అని ఒకవైపు గగ్గోలు పెడుతుంటే రేవంత్ రెడ్డి సి.బి. ఐ విచారణకు కోరడం అంటే మోడీ కోసమే రేవంత్ పనిచేస్తున్నారని అర్థం అవుతుందని అన్నారు. ఆహార ఉత్పత్తిలో ఈ ప్రాజెక్టులు కీలకంగా మారి పంజాబ్ ను మించి 3వేల కోట్ల టన్నుల ఆహార ఉత్పత్తులు సాధించడానికి కె.సి.ఆర్ కృషి చేశారని కొనియాడారు. ఘోష్ కమిషన్ ట్రాష్ అని అసెంబ్లీలో చర్చించకుండా సి.బి. ఇ కి అప్పజెపడంతోనే కాంగ్రెస్ పార్టీ అభాసుపాలు అయిందని ఘాటుగా నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఎన్ని కమీషన్లు వేసినా కె.సి.ఆర్ గారిని ఏమి చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రములో ఒకవైపు యూరియా కొరత,వరదలతో బాధపడుతుంటే రేవంత్ పట్టించుకోకుండా కె.సి.ఆర్ పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కె.సి.ఆర్కి అండగా నిలిచి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అయిన రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాటిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, పరంజ్యోతి, గులం ఖాదర్, కే మాణిక్యం, జాత్రు నాయక్, నరసింహ, విజయ్, ఉస్మాన్, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, కంచ రవి, స్టార్ రహీం, బండారు కృష్ణ , షేక్.జహంగీర్, మాధవ రెడ్డి , హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, సునిల్ వాల్మీకి, జోహెబ్ హుషన్, చిట్యాల రాము, సయ్యద్ జమీల్, సురేష్, ఏకే పాషా,బాలకృష్ణ, గోపాల్ నాయక్, బాలరాజు, ఆశన్న నాయుడు ముని కుమార్, భాను, ఆశన్న నాయుడు శంకర్, భగవంతు,తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై దుష్ప్రచారం సిగ్గు చేటు

- ఎమ్మెల్యే సబితా



**బాలాపూర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్రగా జయశంకర్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బీడు భూముల్లో నీళ్లు పారించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం సిగ్గు చేటు. ప్రజల ముందే ఈ కుట్రలను బహిర్గతం చేస్తాం" అని రేవంత్ సర్కార్‌ను తీవ్రంగా విమర్శించారు. ధర్నాలో గ్రంథాలయ మాజీ చైర్మన్ హాయ్చుతం శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అరకల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మహేశ్వరం నుండి కవితకు మద్దతుగా....



**మహేశ్వరం, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు మద్దతుగా అభిమానులు ఏకమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సమితి వ్యవస్థాపకుడు పల్నాటి నరేష్ మాట్లాడుతూ "బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితమ్మను సస్పెండ్ చేసినా, ఆమె ఏ గుర్తుతో పార్టీ పెట్టినా మహేశ్వరం గడ్డపై మేము అండగా ఉంటాం" అని స్పష్టం చేశారు. కవితపై బీఆర్ఎస్ లో పెరుగుతున్న దూరం, ఆమె స్వతంత్ర రాజకీయ అడుగులు వేస్తున్న సంకేతాల నేపథ్యంలో ఈ మద్దతు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పల్నాటి నరేష్ నేతృత్వంలో తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**దేవరకొండ, సెప్టెంబర్ 02. నీలగిరి ఎక్స్ ప్రెస్:**
డిండి మండల కేంద్రంలో మహోన్నత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చేసిన అపారమైన సేవలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,డిండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి,కాంగ్రెస్ పార్టి నాయకులు నూకం వేంకటేష్,బాదమోని శ్రీనివాస్ గౌడ్ ,మేకల కాశన్న, పోల వెంకటేష్, పోలం లక్ష్మణ్,ఎస్ కే రహీం, తుమ్మల లక్ష్మా రెడ్డి,ఖలీం, మూడవత్ భీముడు, అవుట మల్లేష్, ఎదుర్ల రామకృష్ణ, ఎండి ఖయ్యూమ్, సాయిబాబ, ఎస్ కే ఉమర్, షబ్బీర్, శివ, బాలయ్య, శ్రీను, ప్రవీణ్ రెడ్డి, రాములు, హరిచంద్, అసిఫ్, ప్రశాంత్ రెడ్డి, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్థక సంయుక్త సంచాలకులుగా డా. నల్ల లింగారెడ్డి బాధ్యతల స్వీకరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశువైద్య, పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులుగా ప్రాంతీయ శిక్షణా కేంద్రం సహాయ సంచాలకులు డా. నల్ల లింగారెడ్డి అదనపు బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. అనంతరం జిల్లా పాలనాధికారి పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్యాలయ సహాయ సంచాలకులు డా. వినోద్ కుమార్, వెటరినరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. సురేందర్ రెడ్డి, నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ జిల్లా అధ్యక్షులు గిరిధర్ రావు, కార్యాలయ సూపరింటెండెంట్ జగన్ గౌడ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రఘుపతి పేట హాస్పటల్ సందర్శించిన డిఎంహెచ్ఓ



**కల్వకుర్తి, సెప్టెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిఎంహెచ్ఓ రవికుమార్ గారు పరిశీలన నిమిత్తం వచ్చారు. సిబ్బంది విధులు, సమయపాలనల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల గురించి ఆరా తీసారు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విషజ్వరాల నమోదు తీరును అడిగి తెలుసుకొని వాటి నివారణ చర్యలు, వైద్యం వంటి విషయాలగురించి సుధీర్ఘంగా చర్చించి అన్నివేళల సిద్దంగా ఉండాలని ఆదేశించారు వర్షాలు అధికంగా కురుస్తున్న కారణంగా ఉత్పన్నమయ్యే అంటువ్యాధుల కట్టడిపై తీసుకుంటున్న ప్రణాళికల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల మందులను అందుబాటులో ఉండేటట్లుగా చూడాలని ఆదేశించారు. ఏ ఎన్ ఎమ్ లతో వైద్య సిబ్బంది తో సమావేశమై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందవల్సిన వైద్యం ఇతర సదుపాయాల అమలు విషయమై మార్గ నిర్దేశం చేసారు.మెరుగైన సేవలను అందించడానికి కృషిచేయాలని ఆదేశించారు. అనంతరం డిఎంహెచ్ఓ గా నూతన భాధ్యతలను తీసుకొని మొదటి సారిగా రఘుపతి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఇక్కడి వైద్య అధికారి, సిబ్బంది శాలవ కప్పి సన్మానించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**తిప్పర్తి సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తిప్పర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో పల్ రెడ్డి ఫౌండేషన్ వారిచే 8వ తరగతి విద్యార్థులకు యన్ యంయంయస్ ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పల్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి రామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ఉచిత స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్ కు ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి రామ్ రెడ్డి ,కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, ప్రిన్సిపాల్ ఏ అపర్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ పుట్టినరోజు వేడుకలు



**ఆమనగల్లు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆమనగల్లు మండల కేంద్రంలో అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించి పవన్ ఆశయాలను ప్రజల్లోకి చాటిచెప్పారు.కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని బిక్కొండ్ల నరసింహ, జనసేన పార్టీ నాయకులు, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభు శంకర్, సత్యం, శ్రీను, సోషల్ మీడియా కార్యకర్త రేవెల్లె రాజు, అంకం సత్యం, పవన్ కళ్యాణ్ వీరాభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ధర్నా



మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఏవో శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ "గ్రామాల్లో అధ్యయన యాత్రలు నిర్వహించి ప్రజా సమస్యలను గుర్తించాం. పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్-టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, సత్యనారాయణ రావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వర రావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత వైయస్సార్ విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించిన

-గుండెబోయిన బిక్షం యాదవ్



**కనగల్,సెప్టెంబర్ 2 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దిగవంత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నల్గొండ మాజీ మార్కెటింగ్ చైర్మన్ గుండెబోయిన బిక్షం యాదవ్ కనగల్ మండలం కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ గారు భౌతికంగా మనకి దూరమై 16 ఏళ్లు అవుతోంది కానీ పెద్దాయన చేసిన మంచి మిగిల్చి వెళ్లిన జ్ఞాపకాలు మాత్రం ఇప్పటికీ సజీవంగానే అందరి గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, గోలి నర్సిరెడ్డి, కటికనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పర్సనబోయిన రాజీవ్, మార్కెటింగ్ డైరెక్టర్ ఎస్.కె కరీముల్ల, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం డి.హాఫీస్ , రాయల శ్రవణ్, ఆంజనేయులు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఎం. బాల నరసింహ




**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లక్ష్మణాచారి భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో “దళిత వాయిస్” మాసపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ “స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా దళితులపై దాడులు, కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడులకు తక్షణమే ప్రతిఘటనగా ఉద్యమాలు ప్రారంభించాలి” అని పిలుపునిచ్చారు.‘సమానత్వం, సామాజిక హెూదా, ఆత్మగౌరవం పోరాటాల ద్వారానే సాధ్యమవుతాయి. ఎవరో ఇచ్చే భ్రమను దళితులు వదిలేయాలి” అని స్పష్టం చేశారు.సామాజిక కవి ఎదిరపల్లి కాశన్న మాట్లాడుతూ “దళిత వాయిస్ మాసపత్రిక దళితులలో సామాజిక చైతన్యం పెంచే దిక్సూచి కావాలి” అని అభిప్రాయపడ్డారుకార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కొమ్మ భరత్, బండి లక్ష్మీపతి, బీఎంపీ పార్టీ జిల్లా నాయకులు గడ్డం విజయ్, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు చిన్నపాగ శ్రీను, శివకృష్ణ, శివశంకర్, రాము, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగపతిరావు -సరళాదేవి జ్ఞాపకార్థంగా అన్నదానం



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామ్‌నగర్‌లోని సిద్ధార్థ స్కూల్ సమీపంలోని వినాయక మండపంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు, సరళాదేవి జ్ఞాపకార్థంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, రేఖ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, విద్యార్థులు, మహిళలకు స్వయంగా భోజనం వడ్డించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.రాజేందర్ రావు మాట్లాడుతూ “తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రతి ఏడాది వినాయక ఉత్సవాల్లో అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఛాలెంజ్ యూత్ సభ్యులు విగ్రహ ప్రతిష్ట, సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించారు. భక్తులందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు” అని పేర్కొన్నారు.అదేరోజు చింతకుంట రాజీవ్ గృహకల్ప సైట్ వన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మారుతి నగర్, తిరుమల నగర్ తదితర ప్రాంతాల్లో గణనాథుల మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఛాలెంజ్ యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై అచ్చంపేటలో బీఆర్ఎస్ ధర్నా



**అచ్చంపేట, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో యూరియా కొరత, కాంగ్రెస్ ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు పోకల మనోహర్ మాట్లాడుతూ “రైతులకు యూరియా కూడా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వానికి అధికారం అవసరమా? మార్పు పేరుతో మళ్లీ ఎరువుల కోసం గోసపడిన రోజులు గుర్తొస్తున్నాయి. ఏడు ఎకరాలకు రెండు బస్తాల యూరియానే ఇస్తే, రైతులు ఎలా సాగు చేయగలరు?” అని ప్రశ్నించారు.‘వర్షాల్లో తడుస్తూ, లైన్లలో పడిగాపులు కాస్తూ, ఒక్క బస్తా యూరియా దొరకక నిరాశతో వెనుదిరుగుతున్న రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది” అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొత్త రవీందర్ రావు, కౌన్సిలర్లు కుత్బుద్దీన్, రమేష్ రావు, అంతటి శివ, నాయకులు రహమత్, వావిళ్ళ తిరుపతి యాదవ్, ఖలీల్ ఖాన్, కొర్ర వంశీ, శ్రీకాంత్, కిట్టు పటేల్, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెలిచాల ప్రజా కార్యాలయంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహాన్ని మంగళవారం కొత్తపల్లి చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఇతర అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజేందర్ రావు మాట్లాడుతూ “ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జనాన్ని వైభవంగా జరిపాం. ప్రతి ఏటా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం” అని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో బీఆర్ఎస్ గెలుపు దిశగా కృషి చేయాలి: తాటికొండ శంకర్



**మంథని, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్‌పూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల కన్వీనర్ తాటికొండ శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం రొంపికుంట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, వాటి అమలు గురించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. రొంపికుంటను ఇందిరమ్మ ఇండ్ల ఫెయిలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.రైతుల యూరియా సమస్య, గ్రామ అభివృద్ధిపై కమాన్‌పూర్ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చిందం తిరుపతి, బొమ్మగాని అనిల్ గౌడ్, మేకల సంపత్ యాదవ్, గుర్రం లక్ష్మీమల్లు, ఉప్పరి శ్రీనివాస్, కొండ వెంకటేష్, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



**దేవరకొండ, సెప్టెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ నియోజక వర్గంలోని పలు బీటీ రోడ్లు అంతర్గత రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులను మంజూరు చేయుట కొరకై నేడు హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆర్ అండ్ బి శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,ఆయన తో పాటు దేవరకొండ మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో సంక్షేమ సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు



**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట 126 డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో సెప్టెంబర్ 14న సంక్షేమ సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కాలనీవాసులు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు.మంగళవారం స్టీరింగ్ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌ను కలిసి ఎన్నికల విధివిధానాలు, నియమ నిబంధనలు, షరతులపై చర్చించారు. అనంతరం జగద్గిరిగుట్ట సీఐను కలిసి ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు పోలీసుల సహకారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్, సీఐలను కలిసిన స్టీరింగ్ కమిటీ సభ్యులుగా చింతకుంట్ల అనిల్, జి. కోటేశ్వరరావు, బి. మహేష్ చారి, కె. ప్రకాష్, వెన్ను చిన్మయి, మొగిలి అనిత రెడ్డి, పట్లోళ్ల మాధవి, ఎండి మునిరా బేగం, నరసయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## పార్టీ క్రమశిక్షణపై కేసీఆర్ అప్రతిహత నిర్ణయం

స్రవంతి మోహన్‌రావు



**ఎలిగేడు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ విషయంలో కన్న కూతురైనా మినహాయింపు లేదని నిరూపించిన మహానేత కేసీఆర్ అని ఎలిగేడు మండల మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి ప్రశంసించారు. ‘కన్న పేగు బంధం కంటే పార్టీ బంధం, తెలంగాణ ప్రజల బంధం గొప్పది అని కేసీఆర్ గారు తన నిర్ణయంతో స్పష్టంగా చూపించారు. పార్టీకి నష్టం కలిగించే ఎవరైనా చర్యలు తప్పవు అనే సందేశం ఇచ్చారు” అని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవితపై బీఆర్ఎస్ పార్టీ తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయం నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి.

## వైభవంగా దక్షిణామూర్తి స్వామి రథోత్సవం

**ఆస్పరి సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దక్షిణామూర్తి స్వామి ఆరాధన ఉత్సవాలు రథోత్సవం వైభవంగా జరిగాయి. ఉదయం ప్రభాత సేవ, గంగా పూజ, సద్గురు దక్షిణామూర్తి పంచామృతాభిషేకం, శ్రీ గాయత్రి మాత మహాయజ్ఞం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం దక్షిణామూర్తి స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## చిరస్మరణీయుడు
## వైఎస్సార్‌కు ఘన నివాళి



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ "పేదల ఆత్మబంధువుగా, శత్రువులను కూడా క్షమించగల మానవతావాదిగా వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన మహానేత ఆయన. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో ప్రజల మనసును దోచుకున్నారు. జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు నిర్మించి, రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత ఆయనకే చెందుతుంది" అని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నడవాలని రాజేందర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్ పమేలా



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం మానకొండూర్, కొత్తపల్లి చెరువులు, చింతకుంట కెనాల్ ప్రాంతాలను పరిశీలించి, శానిటేషన్, లైటింగ్, మంచినీటి సౌకర్యం, బోట్లు, ఈతగాళ్లు, క్రేన్లు వంటి ఏర్పాట్లపై సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నిమజ్జన ప్రాంతాల్లో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రోన్ సాయంతో పరిసరాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, గణేష్ ఉత్సవ సమితి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు కాంగ్రెస్ నేతల ఘన నివాళి




**హనుమకొండ, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రజా భవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవప్రదంగా నివాళి ఘటించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ పాలన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని, ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ నేటికీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## వెంకటేశ్వర్లపల్లిలో మహా అన్నదానానికి ఆహ్వానం




**భూపాలపల్లి, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించాల్సిందిగా స్థానిక ఎస్సై దివ్యకు శాలువా కప్పి కమిటీ సభ్యులు ఆహ్వానం తెలిపారు. ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో మునిగంటి రవితేజ, బండారి తిరుపతి, చిరిపోతుల శ్రీకాంత్, సర్వు సాయి, పనాస సిద్దు ఉన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించనున్న ఈ మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.

# 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

### అన్నమనేని తిరుపతిరావు



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జమ్మికుంట మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు. జమ్మికుంట, మాచినపల్లి, కోరపల్లి, మోత్కులగూడెం, రంగమ్మపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లోని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ "2008 డీఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులు గత ఫిబ్రవరిలో విధుల్లో చేరినా, ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోవడం దారుణం. వెంటనే వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, ఎన్నికల హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లలో ఖాళీగా మిగిలిన నాన్-జాయినింగ్ పోస్టులను సీనియారిటీ ఆధారంగా భర్తీ చేయాలని, టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఆలస్యం కావడం వల్ల వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన కేతిరి శ్రీనివాస్ రెడ్డి, బైరి సురేష్, మండల విద్యాధికారి మంతెన హేమలతను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు కట్కూరి శ్రీధర్ రెడ్డి, స్పోర్ట్స్ వింగ్ కన్వీనర్ జిట్టవేణి శ్రీను, మండల శాఖ అధ్యక్షుడు బైరి సురేష్, కామిరెడ్డి రాజిరెడ్డి, పింగిలి విజయ, అలబాక పణి కుమార్, బండ సారంగం, స్నేహలత, పద్మ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# 230 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి వివేక్


**మంచిర్యాల, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మందమర్రి మండలం రామకృష్ణపూర్ ఆర్కేసీవోఏ క్లబ్‌లో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి 230 లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఫిషరీస్ వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 12 వేల కోట్ల రూపాయల వ్యయంతో పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా పంపిణీ చేయలేకపోయారని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకోవడం, ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దండుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆరోపించారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల చెన్నూరు




ప్రాంత రైతుల పంటలు మునిగిపోతున్నా, గత ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కేవలం కమిషన్ల కోసమే తరలించారని ఆరోపించారు. ఫర్టిలైజర్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్హులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, వరదలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్ఎఫ్సీఎల్ రీ ఓపెన్ చేయించి 10 వేల కోట్ల రుణమాఫీ సాధించామని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. యూరియా సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ గల్లీల్లో ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని, ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు.

# ఆరుట్లలో ఘనంగా వైఎస్ వర్ధంతి

-ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం
-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి
-మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి



**మంచాల , సెప్టెంబర్ 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. తన పాలనాదక్షతతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేశారన్నారు అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ మార సురేష్ బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు తలారీ కృష్ణ ఎండి అశ్రఫ్ ఉడుతల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలి

### బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు తొలిసారి కరీంనగర్ జిల్లాకు సెప్టెంబర్ 3న బుధవారం పర్యటించనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన సందర్భంగా నిర్వహించనున్న పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. రామచందర్ రావు బుధవారం ఉదయం 10 గంటలకు గుండ్లపల్లి స్టేజీ వద్దకు చేరుకుంటారని, అనంతరం తిమ్మాపూర్, గన్నేరువరం మండల నేతల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతారని చెప్పారు. 10:30 గంటలకు అలుగునూర్ చౌరస్తా వద్ద హుజురాబాద్, కరీంనగర్ పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికే కార్యక్రమం నిర్వహించనున్నారు. అలుగునూర్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గల కొండ సత్యలక్ష్మి వరకు ర్యాలీగా తరలివచ్చి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ప్రవీణ్ రావు తెలిపారు.

## శివైక్యం చెందిన గోమాతకు హిందూ సంప్రదాయ దహన సంస్కారం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాల్‌టెక్స్ ఫ్లైఓవర్ సమీపంలో శివైక్యం చెందిన గోమాతను గుర్తించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు కంటేవాడ నాగేష్, గోరక్షణ సమితి సభ్యులు గోలి శ్రీనివాస్, నరసింహ మూర్తి, శ్రీనివాస్ తదితరులు హిందూ సంప్రదాయ ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించారు. గోమాతకు స్నానం చేయించి, పసుపు కుంకుమ పెట్టి, భక్తిశ్రద్ధలతో పూడ్చిపెట్టారు. హిందూ సంప్రదాయంలో గోవును దేవతా స్వరూపంగా భావిస్తూ, గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించడం విశిష్టతగా పేర్కొనబడింది.

# అంబేద్కర్ నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్



**రామగుండం, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం అంబేద్కర్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు ఉప్పరపల్లి లక్ష్మయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ప్రారంభించారు. వైద్య సేవల ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌కు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముస్తఫా, కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్, సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సోషల్ మీడియా నాయకులు పీక అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ భూసేకరణ వేగవంతం చేయాలి: కలెక్టర్ పమేలా




**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లు, విస్తీర్ణం తదితర అంశాలపై ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ డీఈలు వేణుగోపాల్, సంతోష్ పాల్గొన్నారు.

# సుల్తానాపూర్‌లో ఘనంగా ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు





**ఎలిగేడు, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలంలోని సుల్తానాపూర్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడలు మంగళవారం ఘనంగా ముగిశాయి. కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడల్లో మండల స్థాయిలో పోటీలను నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన బాలబాలికలను జోనల్ స్థాయికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి అనసూరి నరేంద్ర చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, పరస్పర సహకారాన్ని, ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తాయి. జోనల్ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు కే. ప్రణయ్, వి. శ్రీకాంత్, ఎల్. శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

## – మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద స్పష్టం చేశారు. మంగళవారం చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ. భాస్కర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "గత ఐదేళ్లుగా బ్యాక్ వాటర్ వల్ల రైతులు నష్టపోతున్నారు. గత సంవత్సరం పరిహారం అందించినట్లే ఈ ఏడాది కూడా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం. సుమారు 200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు రైతులు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం మంజూరు చేస్తాం" అని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాల్లో పర్యటించిన మంత్రి, ప్రజలకు అందుతున్న పథకాలు, సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో నీటి అవసరాల కోసం బోర్ వెల్లు, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచి, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అన్నారం గ్రామంలో పర్యటించిన మంత్రి, వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్న తీరును సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించామని, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల శుభ్రతపై అధికారులకు సూచనలు ఇచ్చామని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుడికి అంగరంగ వైభవంగా స్వాగతం పలుకుదాం: గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఎన్. రాంచందర్ తొలిసారి కరీంనగర్ జిల్లాకు పర్యటించనున్న నేపథ్యంలో, ఆయనకు అంగరంగ వైభవంగా స్వాగతం పలుకాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తపల్లి మండలంలో మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామానికి చెందిన బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు ప్రత్యేక సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న నేపథ్యంలో, బీజేపీ భరోసా కలిగించే విధంగా కార్యకర్తలు గ్రామాల్లో కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలన్న లక్ష్యంతో కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో రేణికుంట టోల్ గేట్ వద్ద, అలుగునూర్ కూడలిలో ఘన స్వాగత ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. వాహనాలపై స్టిక్కర్లు విడుదల చేసి, టోల్ గేట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో గుజ్జ శ్రీనివాస్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుగ్గిళ్ల రమేష్, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, ఎడ్ల జోగిరెడ్డి, బూట్ల శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, గడ్డం అరుణ్, బోనాల మోహన్, కొయ్యడ శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, రాజు యాదవ్, మధుకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఈశ్వరాచారి, వెంకటేష్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లిలో ఘనంగా గణనాథుని పూజలు





**ఆమనగల్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆకుతోటపల్లి గ్రామంలో ఆజాద్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్ద అన్నప్రసాద వితరణ చేసిన న్యాలపట్ల నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంలో ?66,666కు లడ్డూ దక్కించుకున్న అన్విత్ బ్యాగ్ మాన్విత ఎంటర్‌ప్రైజెస్ అధినేత న్యాలపట్ల కోండల్ రెడ్డి భక్తి ఉత్సాహాన్ని చాటారు. నిమజ్జన వేడుకల్లో ఊరేగింపు రథాల ముందు కోలాటాలు, జానపద నృత్యాలు, మహిళల బతుకమ్మ పాటలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఊరేగింపు పురవీధుల గుండా సాగి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, కరుణాకర్, కాటం, విజయ్, మల్లేష్, కృష్ణ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు




**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి రాష్ట్రానికి విశిష్ట సేవలందించిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టులు, జేఎన్టీయూ మంథని, శాతవాహన యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కాలేజీలు ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసిన నేత వైయస్సార్," అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా పేదలకు భరోసా కల్పించిన వైయస్సార్ ఆలోచన విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్, పులి ఆంజనేయులు, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్, వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ములుగు రోడ్డుకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలి

### – ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వర్షాలతో గుంతలుగా మారిన ములుగు రోడ్డును పరిశీలించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు రహదారి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, వెంటనే మరమ్మతులు, రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు ఏర్పాటు అంశాలపై సంబంధిత శాఖలతో చర్చించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, బత్తిని శ్రీనివాస్ రావు, తోట వెంకటేశ్వర్లు, దేవరకొండ విజయ సురేందర్, అబూబకర్, అంబేద్కర్ రాజు, బిల్లా రమణ రెడ్డి, మామిడిశెట్టి రాజు, కమల్, వరుణ్, రాకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో పండ్ల పంపిణీ



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని వృద్ధుల వికలాంగుల ఆశ్రమంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్, దేవేందర్ పటేల్, కొండ హరీష్, వసీం, ఇమ్రాన్, ఆసిఫ్, శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైయస్ఆర్ అభిమానులుగా ఆశ్రమ వాసులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ "ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు రుణమాఫీ వంటి పథకాల ద్వారా వైయస్ఆర్ గారు పేదలకు పెద్దన్నగా నిలిచారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిది" అని పేర్కొన్నారు.

## గణనాథునికి పూజలు నిర్వహించిన కార్మిక శాఖ మంత్రి



**మంచిర్యాల, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన వినాయకునికి రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో, మంత్రి గణనాథుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధంగా పనిచేస్తుందని, పెండింగ్‌లో ఉన్న పథకాలను త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చెన్నూరు మండలంలోని సుందరశాల గ్రామంలో కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు.

## జాతీయ రహదారి భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ పమేలా



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ రహదారి 563 నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు నాగరాజు, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు. గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలు, సర్వే నెంబర్లు, పరిహారం చెల్లింపు, భూమి అప్పగించకపోవడానికి కారణాలపై చర్చ జరిగింది. ఇప్పటికే పరిహారం చెల్లించిన భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యంతరాలు ఉన్న భూమి యజమానులతో మాట్లాడి, సేకరణకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూసేకరణ సమస్యలను పరిష్కరించి, అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు అప్పగించాలని ఆమె స్పష్టం చేశారు.

## విద్యకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట:

### -ఎమ్మెల్యే గండ్ర




**భూపాలపల్లి, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు నిలిచే సమస్య, వసతి గృహంలో వేడినీటి అవసరం, దోబీ ఘాట్ వంటి అంశాలపై స్పందించిన ఆయన, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు కూర, సొరకాయ కూర, చారు, పెరుగు అన్నీ బాగున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు.

## సీఈఓ కి సన్మానం

**ఆస్పూరి సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదోన్నతి పై బదిలీ అయిన ఆస్పూరి సొసైటీ సీఈఓ రవికుమార్ కు సొసైటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలూరు కే డి సి సి బ్యాంక్ మేనేజర్ రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీ సర్వసాధారణమని అన్నారు. సీఈఓ గా రవికుమార్ బాగా పని చేశాడని తెలిపారు. ఎక్కడ పని చేసినా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సీఈఓ బి నరసింహులు, క్లర్క్ లక్ష్మీనారాయణ, హనుమంత రెడ్డి, అటెండర్ లక్ష్మన్న ,సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా బీజేపీ వ్యూహం

**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు రేపు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి పర్యటన చేయనున్నారు. రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారి జిల్లాకు రానున్న ఆయనకు గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో ఘన స్వాగతం ఏర్పాట్లు చేశారు. అనంతరం కొండా సత్యలక్ష్మీ గార్డెన్ లో పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, పైస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా వ్యూహాత్మక దిశానిర్దేశం చేయనున్నారు. బీజేపీ నేతలు "అందరికీ ఇచ్చారు అధికారం బీజేపీకి ఇవ్వండి అవకాశం" నినాదంతో ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్ర నిధులతో



జరిగిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు జరిగిన అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహం రూపొందించారు. బండి సంజయ్ నేతృత్వంలో గత ఆరేళ్లలో 20,000 కోట్లకు పైగా నిధులు కరీంనగర్ అభివృద్ధికి ఖర్చు చేసినట్లు బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు కేంద్ర నిధులే మూలమని, వాటిని గణాంకాలతో ప్రజలకు వివరించేందుకు సిద్ధమయ్యారు. ఉచిత సైకిళ్లు పంపిణీ, శాతవాహన యూనివర్సిటీకి 12B హోదా, సైనిక్ స్కూల్, ఆర్వోబీలు, కుల సంఘ భవనాలు, స్మశానవాటికలు, రోడ్లు వంటి అభివృద్ధి పనులను ఇంటింటికీ ప్రచారం చేయనున్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు తేలిన వెంటనే మరో దఫా సర్వే నిర్వహించి బలమైన అభ్యర్థులను బరిలో దింపే వ్యూహం బీజేపీ రూపొందించింది.

# గ్రామ సమస్యలపై బీజేపీ మండల అధ్యక్షుడి పర్యటన

**మంథని, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కమాన్పూర్ మండలంలోని గుండారం, జూలపల్లి గ్రామాల్లో ప్రజా సమస్యలపై బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ పర్యటించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెడ్మాస్టర్లు, స్థానికులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. గుండారం ఎస్సీ కాలనీలో పాఠశాల భవనం నిరుపయోగంగా ఉండటం, వర్షాలతో ఇల్లు కూలిపోవడం, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. అంగన్వాడి పాఠశాల దయనీయ స్థితిలో ఉండటం, స్లాబ్ నుండి పెచ్చులు పడటం వల్ల పిల్లలు



భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. జూలపల్లి గ్రామంలో వంట గ్యాస్ లేక వర్షాకాలంలో కట్టెలతో వంట చేయాల్సిన పరిస్థితి, చెరువు కట్ట దారి బురదమయం కావడం, మల్లికార్జున స్వామి ఆలయ దారి వెడల్పు అవసరం, పాఠశాలలో PET లేకపోవడం, కంప్యూటర్లు ఉన్నా ఇన్స్ట్రక్టర్ లేకపోవడం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయి. సానిటైజేషన్ లేకపోవడం, దోమల మందు, బ్లీచింగ్ పౌడర్ వినియోగం లేకపోవడం వల్ల ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని మండల అధ్యక్షుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం, ఇన్చార్జి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల పరిపాలన కుంటుబడిపోయిందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే బీజేపీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్, బీజేపీ కుట్రతోనే

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ..

-ఇబ్రహింపట్నం లో బీఆర్ఎస్ నేతల నిరసన




**ఇబ్రహింపట్నం,సెప్టెంబర్ 2 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ అంటేనే మోసం.. రేవంత్ అసమర్థ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్నారని అని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ





ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో కలసి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ....రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుని మూసివేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనుసైగలో సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును మూసివేయడంతో పాటు కేసీఆర్, హరీశ్ రావుపై కుట్రతోనే సీబిఐ విచారణకు ఆదేశించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుండని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేసి బద్నాం చేస్తుందన్నారు. బనకచర్లను నిర్మాణం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తే రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి వనరులను సంరక్షించకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి. బిఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ లు, డైరెక్టర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు , బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై కక్ష సాధింపు తగదు

### – జంగిలి యాదగిరి

**వెల్దండ, సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాజకీయ కక్షతో వ్యవహరించడం తగదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మండిపడ్డారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాజకీయాలంటే సిద్ధాంతాల పోరాటం. వ్యక్తిగత కక్షలు, ప్రతీకార చర్యలు ప్రజాస్వామ్యానికి హానికరం. కేసీఆర్‌ను ఓడించలేక సిబిఐ విచారణ పేరుతో కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భావిస్తే, శాస్త్రీయంగా నిరూపించాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపై ఉంది" అని వ్యాఖ్యానించారు. "తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని గతంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కక్ష సాధింపు చర్యలుగా మారుతున్నాయి.



ప్రజలు వీటిని గమనిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దంక మోగడం ఖాయం" అని జంగిలి యాదగిరి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జంగిలి ప్రసాద్, పోలే అశోక్, తగుళ్ల కొండల్ యాదవ్, సిర్సనగండ్ల శేఖర్, మట్ట రఘు గౌడ్, బార్కం గణేష్, బిట్టి సైదులు, పిల్లి శ్రీను, సదేమోని బాలకృష్ణ, మందిరం మల్లేష్, ఈదులపల్లి శ్రీనివాసులు, గోరటి దశరథము, ఎండి అన్వర్, రాజు, రమేష్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 206 పాయింట్లు డౌన్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు నష్టాల్లోకి వెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. 80,520 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 70,761.14 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 80,008.50 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 206.61 పాయింట్లు పతనమై.. 80,157.88 వద్ద ముగిసింది. నిఫ్టీ 45.45 పాయింట్లు తగ్గి 24,579.60 వద్ద స్థిరపడింది. దాదాపు 2,413 షేర్లు లాభపడగా.. 1,551 షేర్లు పతనమయ్యాయి. డాలర్ ఐదు వారాల కనిష్ట స్థాయికి చేరుకుంది. బంగారం రికార్డు స్థాయికి చేరుకుంది. పెట్టుబడిదారులు ఈ వారం ఆర్థిక డేటా కోసం ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోత అంచనాలను బలోపేతం చేయనున్నది. ఈ నెల చివరలో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని మార్కెట్లు విస్తృతంగా అంచనా వేస్తున్నాయి. 25 బేసిస్ పాయింట్ల కోతకు 89శాతం అవకాశం ఉంది. కానీ, ఈ వారం డేటా పెట్టుబడిదారులు సెంట్రల్ బ్యాంక్ కోత దిశగా మొగ్గు చూపుతుందా? లేదా? అంచనా వేసేందుకు సహాయపడనున్నది. ఫెడ్ పాలసీ సమావేశానికి వారం ముందు, సెప్టెంబర్ 11న విడుదల కానున్న ఆగస్టు మాసానికి సంబంధించిన యూఎస్ ద్రవ్యోల్బణ నివేదిక, కేంద్ర బ్యాంకు దశలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. స్విస్ ఫుడ్ దిగ్గజం చీఫ్ ఎగ్జిక్యూటివ్ లారెంట్ ఫ్రీక్సేను సబార్డినేట్‌తో అక్రమ సంబంధం ఉందనే ఆరోపణలపై పదవీకాలం పూర్తి అయిన ఏడాది తర్వాత నెస్లే మంగళవారం 3శాతానికి పడిపోయింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, రిలయన్స్, బీఈఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ లాభాల్లో ముగియగా.. టీసీఎస్, మారుతి, హెచ్‌సీఎల్ టెక్, ఎస్‌బీఐఎన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, కొటక్ బ్యాంక్, ఏషియన్ పేయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి.

## భారత విపణిలో టెస్లాకు నిరాశే.. ఆశించిన స్థాయిలో లేని బుకింగ్స్..!

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఆ తర్వాత ఢిల్లీలో రెండో షోరూంను కూడా లాంఛ్ చేసింది. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. ఎందుకంటే టెస్లా ప్రపంచ వ్యాప్తంగా కేవలం నాలుగు గంటల్లోనే ఇన్ని కార్లను విక్రయిస్తుంది. దీంతో భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీకి చెందిన కీలక వ్యక్తులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ




చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. RWD (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే RWD వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత EV మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోందన్నది టాక్.

## తక్కువ ధరకే అదిరిపోయే ఫీచర్లతో శాంసంగ్ నుంచి 5జీ మొబైల్..

### విడుదలకు ముందే వివరాలు లీక్!

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ కంపెనీ శాంసంగ్ సరికొత్త 5జీ మొబైల్‌ను లాంచ్ చేయబోతుంది. Samsung Galaxy F 17ను తొందరలోనే భారత విపణిలోకి తీసుకురానుంది. అయితే ఈ ఫోన్‌కు సంబంధించిన ఫీచర్లు, ఇతర వివరాలను శాంసంగ్ కంపెనీ రిలీజ్ చేయడానికి ముందే దీని స్పెసిఫికేషన్లు లీకయ్యాయి. పలు ఆన్‌లైన్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన ఫీచర్లు వైరల్‌గా మారాయి. ఆ లీకుల ప్రకారం.. ప్రకారం ఈ మొబైల్ ఎక్సీనోస్ 1330 చిప్‌సెట్ ప్రాసెసర్‌తో పాటు 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ, సూపర్ AMOLED డిస్‌ప్లే, 90 హెర్ట్జ్ రీఫ్రెష్‌తో



వస్తుంది. స్క్రీన్‌పై స్క్రాచ్‌లు పడకుండా గొరిల్లా గ్లాస్ విక్టస్ స్క్రీన్‌ను ఇస్తున్నారు. ఇందులో 50 మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరాతో పాటు 5 మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్, 2 మెగా పిక్సెల్ మాక్రో కెమెరాలు ఉన్నాయి. సెల్ఫీల కోసం 13 మెగా పిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఇస్తున్నారని తెలుస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్25 వాట్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్టుతో వస్తుంది. కాగా, ఇందులో చార్జర్ రావడం లేదని లీకుల ద్వారా తెలుస్తోంది. ఆండ్రాయిడ్ 15 ఓఎస్‌తో ఈ మొబైల్ వస్తుంది. ఇందులో ఆరు సంవత్సరాల ఆండ్రాయిడ్ అప్‌డేట్స్‌తో పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందించనున్నారని సమాచారం. ఇందులో ఏఐ ఫీచర్లు కూడా ఉన్నాయని లీకుల్లో చెబుతున్నారు. ఈ స్మార్ట్ ఫోన్ ధర విషయానికొస్తే 4 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధరను 14,499 రూపాయలుగా నిర్ణయించినట్లు లీకుల ద్వారా తెలుస్తోంది. ఇక 6 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్‌స్టోరేజీ వేరియంట్ ధరను రూ.15,599గా నిర్ణయించారని సమాచారం. ఈ స్మార్ట్ ఫోన్ 6 సంవత్సరాల ఆండ్రాయిడ్ అప్ డేట్స్ తో పాటు 6 సంవత్సరాల సెక్యూరిటీ అప్ డేట్స్ తో రానున్నట్లు తెలుస్తుంది. అలాగే బాక్స్ లో ఛార్జర్ ని కూడా కంపెనీ ఇవ్వడం లేదని లీకుల ద్వారా తెలుస్తుంది.

## కొత్త స్పాన్సర్ వేటలో బీసీసీఐ.. రూ.300 కోట్ల టర్నోవర్ ఉంటేనే ఛాన్స్..!

భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త జెర్సీ స్పాన్సర్ వేటలో పడింది. కేంద్ర తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్, గ్యాంబ్లింగ్ నియంత్రణ చట్టం కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు చేసుకున్న బీసీసీఐ.. టీమిండియా కొత్త స్పాన్సర్ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్డింగ్ స్వీకరిస్తామని తెలిపింది. స్పాన్సర్ నియమ నిబంధనల గురించిన వివరాలు సెప్టెంబర్ 2 మంగళవారం నుంచి అందుబాటులో ఉంచనుంది. అంతేకాదు దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 16 తుది గడువుగా నిర్ణయించింది బీసీసీఐ. కొత్త స్పాన్సర్ ఎంపిక విషయంలో మాకు స్పష్టత ఉంది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించినందున డ్రీమ్ 11 వంటి సంస్థలతో బీసీసీఐ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించదు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఆంక్షల కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం ముగిసిపోయింది. అందుకే కొత్త





స్పాన్సర్ ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఆశావహులు సెప్టెంబర్ 16లోపు బిడ్డింగ్ వేయాలి అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించాడు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త స్పాన్సర్ ఎంపిక చేపట్టనుంది బీసీసీఐ. అందుకే.. స్పాన్సర్‌కు ఉండాల్సిన అర్హత ప్రమాణాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. ఆర్థికంగా, వ్యక్తిగతంగా కొన్ని లక్షణాలు ఉన్న వాటినే పరిశీలిస్తామని భారత బోర్డు స్పష్టంగా పేర్కొంది. అవేంటంటే.. గత మూడేళ్ల కాలంలో కంపెనీ టర్నోవర్ సగటున రూ.300 కోట్లు ఉండాలి. కంపెనీ నికర ఆస్తుల విలువ గత మూడేళ్లలో రూ.300 కోట్లు ఉండి తీరాలి.

**వ్యక్తిగతంగా అయితే..**

కంపెనీపై, ఆ సంస్థ యజమానిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. మోసాలకు పాల్పడం, ఆర్థిక నేరాల్లో భాగమవ్వడం వంటివి అన్నమాట. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆర్థికపరమైన ప్రయోజనాల్లో వైరుధ్యం ఉండకూడదు. ఏదైనా నేరం కింద రెండేళ్లకు పైగా జైలు జీవితం అనుభవించకూడదు. మరీ ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఇండియా జాబితాలో ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ఉండకూడదు.

## భారత్‌తో వన్డే సిరీస్‌కు పాట్ కమ్మిన్స్ దూరం..! ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా..!

భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాట్ కమ్మిన్స్ అందుబాటులో ఉండడం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. రాబోయే యాషెస్ సిరీస్‌కు సిద్ధయ్యేందుకు పూర్తి ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు కమ్మిన్స్‌ను జట్టులోకి తీసుకోవడం లేదని.. ప్రస్తుతం రిహాబిలిటేషన్ ప్రణాళికపై దృష్టి సారిస్తాడని పేర్కొంది. కీలక సిరీస్‌లకు కమ్మిన్స్ దూరం కావడం ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ కావొచ్చు. ఇటీవల స్కాన్‌లో నడుము దిగువ భాగంలో బోన్స్‌లో ఒత్తిడి ఉన్నట్లుగా గుర్తించారు. వన్డేలు, టీ20లో శారీరక శ్రమ ఇప్పటికే విపరీతంగా పెరగడంతో గాయం మరింత ఆందోళన కలిగిస్తున్నది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లకు క్రికెట్ ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్‌కు ఇప్పటికే విశ్రాంతి ఇచ్చింది. గత టెస్ట్ సిరీస్ సమయంలో వెన్నునొప్పి ఉండగా.. తీవ్రత పెరిగింది.




ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నవంబర్‌లో యాషెస్ సిరీస్ జరుగనున్నది. నవంబర్ 21న పెర్త్‌లో మొదలుకానున్నది. కమిన్స్ సన్నద్ధతపై బోర్డు ఆశాజనకంగా ఉంది. తొలి టెస్ట్ వరకు కోలుకుంటాడని భావిస్తుంది. అయితే, అప్పటి వరకు సన్నద్ధమవుతాడా? లేదా? అన్నది స్పష్టంగా లేదని సెలక్షన్ కమిటీ చీఫ్ జార్జ్ బెయిలీ తెలిపారు. కమిన్స్ లేకపోవడంతో మిచెల్ మార్ష్ భారత్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. అదే సమయంలో ఫాస్ట్ బౌలింగ్ భారాన్ని బెన్ ద్వార్షుయిస్, జోష్ హాజిల్‌వుడ్, సీన్ అబాట్ మోయనున్నారు. భారత్, న్యూజిలాండ్ వంటి బలమైన ప్రత్యర్థులపై ఆస్ట్రేలియా జోరు కొనసాగించే బాధ్యత వీరిపైనే ఉన్నది. ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ మంగళవారం టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, భారత్‌తో జరిగే మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో ఆడే అవకాశాలున్నది. కమ్మిన్స్ లేకపోవడం టీమిండియాకు ఊరట కలుగనున్నది. ఎందుకంటే ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించనున్నారు. కీలమైన ఫాస్ట్ బౌలర్, రెగ్యులర్ కెప్టెన్ లేకపోవడంతో భారత జట్టులో మనోధైర్యం పెంచుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యాషెస్‌కు ముందు ఆస్ట్రేలియా కమ్మిన్స్ విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకూడదని మాజీలు సూచిస్తున్నారు. అందుకే భారత్, న్యూజిలాండ్‌తో సిరీస్‌లకు దూరంగా ఉంచినట్లుగా భావిస్తున్నారు.

# స్పోర్ట్స్

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన పాక్ బ్యాటర్ అసిఫ్ అలీ




**ఇస్లామాబాద్**

పాకిస్థాన్ బ్యాటర్ ఆసిఫ్ అలీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. 33 ఏళ్ల ఆ క్రికెటర్ పాకిస్థాన్ తరపున 58 టీ20 మ్యాచ్‌లు, 21 వన్డేలు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 959 రన్స్ చేశాడు. దీంట్లో మూడు సెంచరీలు ఉన్నాయి. చివరి సారి అతను 2023 ఆసియా గేమ్స్‌లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2022, 2021 పాక్ టీ20 వరల్డ్‌కప్ జట్టులో అతను ఆడాడు. పాకిస్థాన్ జెర్సీ ధరించడం గొప్ప గౌరవంగా భావిస్తానని, దేశం తరపున ఆడడం గర్వంగా ఫీలవుతున్నట్లు తన సోషల్ మీడియా పోస్టులో తెలిపారు. 2018 ఏప్రిల్‌లో వెస్టిండీస్ తో జరిగిన టీ20లో అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది పాక్ లీగ్ క్రికెట్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు టైటిల్ గెలుచుకున్నది. ఫైనల్లో చేజింగ్ చేస్తూ ఓ దశలో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో అతన్ని వన్డే జట్టులోకి తీసుకున్నారు. దేశవాలీతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న లీగ్ క్రికెట్‌లో ఆడనున్నట్లు అసిఫ్ అలీ పేర్కొన్నాడు.